RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 04 గురువారం సంపుటి : 29 సంచిక : 70

# వైపాలెంలో త్రిముఖ పోరు తప్పదా.... ?



- వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా తాటిపర్తి...
- తెదేపా అభ్యర్థిగా గూడూరి...
- కాంగ్రెస్ అభ్యర్థిగా బూదాల?



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పశ్చిమ ప్రాంతమైన ఎర్రగొండపాలెం నియోజకవర్గం లో రాజకీయ పోరు రసవత్తరంగా మారనుంది.ఇప్పటివరకు తెదేపా,వైకాపాల మధ్య పోరువుంటుందని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కాంగ్రెస్ అభ్యర్థిగా బూదాల అజితారావు బరిలో నిలుస్తున్నారు అనే వార్తలు నియోజకవర్గంలో వినపడుతున్నాయి. నియోజకవర్గంలో రెండు మార్లు తెదేపా అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి చెందిన బూదాలకు ఒకవైపు సానుభూతితో పాటు మరో వైపు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో బలం,బలగం ఉన్న మాట మాత్రం వాస్తవం.శాయశక్తుల టిడిపి టికెట్ కు పలుమార్లు ప్రయత్నించిన తెదేపా అధిష్టానం మాత్రం గతంలోనే ఎరిక్షన్ బాబుకు మాట ఇచ్చామని మాట తప్పే ప్రసక్తి లేదని తెలియజేయడంతో ఇండిపెండెంట్గా అయినా బరిలో నిలవాలని ప్రయత్నాలు చేసింది. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం నియోజకవర్గంలో బూదాల అజితారావుకు ఉన్న స్టామినాను గుర్తించి ఆమెను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడానికి చర్యలు చేపట్టిందని వార్తలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. బూదాలకు నియోజకవర్గంలో పట్టున్నమాట మాత్రం వాస్తవం కానీ, కొద్దిరోజుల క్రితం ఆమె వర్గం వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకుంది. ప్రస్తుతం తెదేపా, వైసీపీలలో ఆమె వర్గం ఉన్న మాట మాత్రం వాస్తవమే అయినా వారందరూ బూదాలకు మద్దతు తెలియజేస్తారా లేదా చూడాలి. మరోవైపు నియోజకవర్గంలో వరుస పర్యటనలతో తాటిపర్తి తన ప్రచారాన్ని ముమ్మరంగా చేసి ఉన్నారు. ప్రచార కార్యక్రమాలలో అందరిని ఆకట్టుకోవటమే కాక వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. వెళ్లిన ప్రతిచోట ఇతర పార్టీల నుండి చేరికలు సైతం నిర్వహిస్తున్నారు. మరోవైపు తెదేపా అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలోనే ఉంటూ ఐదు మండలాలను సందర్శించి ఉన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించడమే కాక ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మరొకవైపు వైఎస్ఆర్సిపి పార్టీ నుండిపేరున్న నాయకులను పార్టీలోకి చేర్చుకొని పార్టీ బలం పెంచుకున్నారు.ఈ పరిస్థితులలో బూదాల రాక ఏ పార్టీ ఓట్లకు గండి పెడుతుందో వేచి చూడాలి. మొత్తం మీద నియోజకవర్గంలో త్రిముఖ పోరు రసవత్తరంగా జరగనున్నది అనేది మాత్రం వాస్తవం.

## మార్కాపురం అభివృద్ధి కి అండగా నిలవండి ..

**అన్నా చైతన్య**

**- తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం**





అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణ అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యం అని,వచ్చే ఎన్నికల్లో జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి గా చేయడం ద్వారా మన పట్టణ అభివృద్ధి కి పాటుపడదామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నారాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం పట్టణంలోని 10,11 వ బ్లాక్ లలో ఆయన ప్రచారం నిర్వహించారు. 10,11వ బ్లాక్, ఎస్సీ బీసీ కాలని,చెన్నకేశవ నగర్ నందు తండ్రి గెలుపుకోసం మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం నిర్వహించారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కి,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్ రెడ్డికి రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై వేసి,వేయించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. 2..లో

## పాలుట్ల లో పర్యటించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**- ఓటరు ప్రతిజ్ఞ.. ఓటు హక్కు వినియోగంపై అవగాహన**






అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జిల్లా కేంద్రం ఒంగోలుకు సుమారు 190 కిలో మీటర్ల దూరంలోని ఒక 2..లో

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి

**కెపి సతీమణి కల్పనారెడ్డి**



అగ్ని న్యూస్, గిద్దలూరు: వైఎస్ఆర్సిపి అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి ప్రచారంలో దూసుకుపోతోంది.పలు ప్రాంతాల్లో ఇప్పటికీ ఆమెప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమె వెంట పలువురు వైఎస్ఆర్సిపి మహిళ నేతలు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం గిద్దలూరు టౌన్ లోని పాములపల్లి రోడ్డు 16 వ వార్డులో ప్రచార పర్యటనలో భాగంగా ప్రచారం కొనసాగిస్తున్న కల్పనా రెడ్డికి పెళ్లికూతురికి మంగళ స్నానం 2..లో

## మార్కాపురం అభివృద్ధి కి అండగా నిలవండి ..

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, నాయకులు ఉత్తమ్ కుమార్,బాబి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలుట్ల లో పర్యటించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

మొదటి పేజి తరువాయి

మారుమూల గ్రామం.ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ – శ్రీశైలం టగర్ రిజర్వ్ ఫారెస్టులో ఈనియోజకవర్గ కేంద్రానికి సుమారు 40 కిలో మీటర్ల దూరంలో ఉంది. జిల్లా కేంద్రంలో పాటు నియోజకవర్గ కేంద్రానికీ దూరంగా ఉన్నప్పటికీ వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని మొత్తం 2183 పోలింగ్ కేంద్రాల్లో ఇక్కడ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రమే క్రమసంఖ్య పరంగా మొదటి స్థానం దక్కించుకుంది. ఆ గ్రామం పేరు...పాలుట్ల !. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్నందున ఈ గ్రామస్తులకు విద్యుత్, నీటి సౌకర్యాన్ని సోలార్ పవర్ సిస్టం,హౌ బోర్వెల్స్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్నది. సుమారు 3000 మంది జనాభా ఉన్న ఇక్కడ ఓటర్లు 961 మంది ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ 70 శాతం పోలింగ్ నమోదైనది. ఈసారి కనీసం 80 శాతం నమోదయ్యేలా చూడాలని అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. తద్వారా మారుమూల గ్రామమైనప్పటికీ ఇతర గ్రామాలకు ఇది ఆదర్శంగా ఉండేలా దృష్టి సారించింది. ఈ దిశగా ఓటర్లలో చైతన్యం కల్పించేలా కలెక్టరు ,జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ ' స్వీప్ ' కార్యక్రమం నిర్వహించింది. ముందుగా పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు కల్పించిన కనీస మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అర్హులందరూ ఓటు వేయాలనిహౌ పిలుపునిచ్చారు. ఓటు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, దానిని వినియోగించుకోవలసిన బాధ్యత కూడా ఓటర్ల పై ఉన్నదని ఆయన చెప్పారు.ప్రజాస్వామ్యంలోప్రతి ఓటు ఎంతో విలువైనదని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుకే తనతో పాటు ఎన్నికలకు సంబంధించిన అధికారులు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి,హౌ వలస వెళ్లిన వారందరినీ కూడా ఎన్నికల సమయానికి వచ్చేలా చూడాలని ఆయా కుటుంబ సభ్యులకు సూచించారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఓటర్ల చేత కలెక్టర్ ఈ సందర్భంగా ప్రతిజ్ఞహౌ చేయించారు. ఓటు ఆవశ్యకతను తెలిపేలా స్వీప్ నోడల్ అధికారులు రూపొందించిన పోస్టర్లను స్థానికుల ఇళ్లకు అతికించి ఓటర్లలో ఆయన స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో ఐ.టీ.డీ.ఏ.ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రా రెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా,డీ.డీ.పీ.టీ.(మార్కాపురం) జి.విఘ్నేష్ అపావ్, సబ్ డీ.ఎఫ్.ఓ.ఏ.వేణు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథ రావు జిల్లా స్వీప్ నోడల్ అధికారులు జ్యోతి, బి.రవి, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ, డీ.ఎల్.డీ.ఓ. సాయి కుమార్, తహశీల్దార్ సోమా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కెపి సతీమణి కల్పనారెడ్డి

మొదటి పేజి తరువాయి

చేస్తున్న కుటుంబం కనిపించింది.ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వెంటనే కుటుంబ సభ్యుల తో కలిసి నూతన వధువుకు మంగళ స్నానం చేయించి ఆశీర్వదించారు.ప్రచారంలో నవ వధువు కు మంగళ స్నానం చేయించిన కల్పనారెడ్డి ని పలువురుఅభినందించారు.ప్రచారంలో పూర్తిచేసిన ఈ కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ప్రతి ఒక్కరితో తమ కుటుంబ సభ్యుల్గాగా కలిసిపోయే తత్వం కల్పనారెడ్డిలో ఉందని పలువురు కొనియాడారు...

# వర్ణనాతీతం పెన్షన్ దారుల అవస్థలు



అగ్ని న్యూస్ ,గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గంలో పెన్షన్ దారుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.అధికారులు 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 6వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు వార్డు,గ్రామ సచివాలయాలలో పెన్షన్లు అందిస్తామని ముందుగానే తెలిపారు. కానీ ఈ సమాచారం చాలామంది పెన్షన్ దారులకు తెలియలేదు.దీంతో 3వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుంచే పెన్షన్ దారులు గ్రామ,వార్డ్ సచివాలయాల వద్ద పెన్షన్ల కోసం పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి పెన్షన్లు అందిస్తారని తెలుసుకున్న వృద్ధులు కొందరు నిరాశతో ఇంటి బాట పట్టగా మరి కొంత మంది పెన్షన్ దారులు చెట్ల కింద సచివాలయాల నీడ ప్రాంగణంలో పడి కాపులు కాస్తున్నారు.కనీసం తాగేందుకు నీరు కూడా పెన్షన్ దారులకు అందుబాటులో లేకపోవడంతో పెన్షన్ దారులు తీవ్ర అవస్థలు పడ్డారు.

# పెన్షన్ దారులు ఆందోళన చెందవద్దు



**- సచివాలయ సిబ్బంది ద్వారా ఖచ్చితంగా పెన్షన్ అందిస్తాం**

అగ్ని న్యూస్,గిద్దలూరు: ఫించన్ దారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. సచివాలయాల దగ్గర పెన్షన్ దార్లకు అన్ని రకాల మౌలిక వసతులు కూడా కల్పించాం అని తెలిపారు.పెన్షన్ దారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ఈసీ ఆదేశాల ప్రకారం వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయ సిబ్బంది ద్వారా ఈరోజు మధ్యాహ్నము రెండు తర్వాత నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు.గిద్దలూరు నగర పంచాయతీలో గల ప్రతి ఒక్క సచివాలయం దగ్గర టెంట్లను, మంచి నీటిని, కుర్చీలను కూడా ఏర్పాటు చేశామని పెన్షన్ దారులు ఆందోళన చెంది ఒకేసారి రావనవసరం లేదని ఆయన అన్నారు. సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా పింఛన్ అందిస్తారని ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా సచివాలయాలలో సిబ్బంది ఉదయం 6 నుంచి పింఛన్లు పంచడానికి అందుబాటులో ఉంటారని కచ్చితంగా అందరికీ పింఛన్ పంపిణీ చేసిన తర్వాతే రాత్రి ఇంటికి వెళ్తారని అందని వారికి కూడా సచివాలయ సిబ్బంది కచ్చితంగా అందిస్తారని తెలిపారు. పాముల పల్లె ,మొదం పల్లె, కొండ పేట నగర పంచాయతీ కి దూరంగా ఉన్న వృద్ధులు సచివాలయం దగ్గరికి రానవసరం లేదని వారికి మా సచివాల సిబ్బంది నేరుగా ఇంటి దగ్గరికి వచ్చి అందిస్తారని హామీ ఇచ్చారు.అదేవిధంగా సచివాల సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతతో లబ్ది దారులకు పెన్షన్ కోసం ఓర్పుగా సమాధానం చెబుతూ పెన్షన్ ఇవ్వాలని, 80 సంవత్సరములు దాటిన వితంతు పెన్షన్ తీసుకునే వారు, మానసిక వికలాంగులు వీల్ చైర్ వికలాంగులు , సైనిక్ వెల్ఫేర్ ,మంచం లో ఉండే పింఛన్ దారులకు వారికి ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సూరేపల్లి లో జనసేనాని కాశీనాథ్ సమావేశం



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని సూరేపల్లి గ్రామం నందు రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకుల,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, గుండెబొమ్మ శ్రీను, యాదగిరి శివ, గ్రంథే కిషోర్, బాబు,శ్రీకాంత్, ఆదినారాయణ,చలపతి, జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండ జలాలు రావాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- టీడీపీ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి మండలానికి వెలుగొండ జలాలు రావాలంటే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యం అని టీడీపీ యువనేత కందుల విఘ్నేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని నిమ్మవరం, రాముల వీడు గ్రామాలలో " ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ గత 22 సంవత్సరముల నుండి ప్రజల ప్రజాసేవలోనే ఉన్నామని,వచ్చే ఎన్నికల్లో ఒక ఛాన్స్ ఇవ్వాలని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో రెండు సంవత్సరాలలోపు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పొదిలి మండలంలో వెలుగొండ జలాలు తీసుకువస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల జీవితాలు బాగుపడాలంటే మార్కాపురం ప్రత్యేక జిల్లా తోనే సాధ్యమని తెలుగు దేశం పార్టీ గెలిస్తేనే జిల్లా సాధ్యమవుతుంది అని వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని ప్రజలు ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు , రాములవీడు గ్రామాల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం వేద మంత్రోచ్చారణ లతో సాగుతున్న క్రతువులు

కళశ ధ్వజస్తంభమునకు ధాన్యాధివాసం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నుల పండువగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణ లతో ఆలయ ప్రాంగణం లో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు,వేద పండితుల శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు గోపాలుని హరిహరరావు, గుంటక సుబ్బారెడ్డి,సూరె సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలు మెరుగుపడేలా జగనన్న పాలన



- నాగార్జున రెడ్డిని గెలిపించాలని సతీమణి కల్పనా రెడ్డి,సోదరి పద్మావతి, కుటుంబ సభ్యుల ప్రచారం
- ఘనంగా స్వాగతం పలికిన గిద్దలూరు మునిసిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య నాయకులు
- పాదయాత్ర లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన జగనన్న

అగ్ని న్యూస్, గిద్దలూరు: బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాలు మెరుగుపడేలా ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని కల్పనా రెడ్డి అన్నారు.అనంతరం ఈ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక మార్పులు సంస్కరణలకు ముఖ్య మంత్రి జగనన్న శ్రీకారం చుట్టారన్నారు.ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక నవరత్నాలతో పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా నిలిచారు. పేదల కన్నీళ్లు తుడిచి సీఎం జగన్ వారి గుండెల్లో నిలిచారని అన్నారు. జగనన్న పరిపాలనలో అన్ని వర్గాలు, కులాలు, ప్రతి ఒక్కరికి మంచి జరిగిందన్నారు.రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త కుందూరు నాగార్జున రెడ్డి, ఎంపీ అభ్యర్థి గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గిద్దలూరు పట్టణంలోని 16 వ వార్డుల్లో కల్పనా రెడ్డి, సోదరి పద్మావతి పర్యటించారు.కావున ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వంకు అండగా ఉండాలని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయితీ, మండల పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ల, అన్ని వార్డుల నాయకులు, జే సి యస్ కన్వీనర్ లు,మహిళా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

## సిబ్బంది ఎవరూ లేకపోవడంతో వెనుతిరుగుతున్న ప్రజలు




అగ్ని న్యూస్, గిద్దలూరు :సచివాలయంలో పర్యవేక్షించాల్సిన ఎంపీడీవో ఈవో ఆర్డి కనుచూపుల మేరకూడా తనిఖీలు చేయక పోవడంతో సచివాలయ సిబ్బంది ఇష్టా రాజ్యంగా విధులకు గైర్హాజరవుతూ ఉన్నారు. ఒకవేళ ఎవరైనా వెళ్లి సచివాలయంలో ఈ సిబ్బంది ఎక్కడ ఉన్నారు అని అడిగితే ఫీల్డ్ లో ఉన్నారు అని, ఈరోజు రా రేపు రా అంటూ సచివాలయ చుట్టూ తిప్పుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.సమయ ానికి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాల్సిన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. నల్లగుంట్ల గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎవరు 10:30 గంటలు అయినప్పటికీ గ్రామ సచివాలయానికి రాకపోవడంతో పింఛన్ కొరకు వస్తున్న పింఛన్దారులు నిట్టూరుస్తూ వెనుతిరుగుతున్నారు.ఉన్నతాధికారులు ఈ విషయం పై ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# వైసీపీ పాలనలో బెస్తలకు న్యాయం




అగ్ని న్యూస్,గిద్దలూరు:నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి బెస్త సంఘం మద్దతు ఎప్పుడూ ఉంటుందని అర్ధవీడు మండలం మొహిద్దిన్ పురం గ్రామ బెస్త సంఘం నాయకులు తెలిపారు. మొహిద్దిన్ పురం గ్రామ సర్పంచ్ కందుల రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలు వారు నాగార్జున రెడ్డిని కలిసి ఆయనకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కెపి మాట్లాడుతూ రాష్ట్రంలోసంక్షేమ పథకాలను అమలు జరగాలంటే జగనన్న ప్రభుత్వం ఏర్పాటు కావాలని అన్నారు.

# అవ్వ తాత ఇబ్బందులకు కారణం ఎవరు

**- తాటిపర్తి చంద్రశేఖర్**



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసిందని కానీ నేడు అవ్వ తాతలు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని తాటిపర్తి ప్రశ్నించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా వారి ఇంటి వద్దనే అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన కోరారు. మొదటి నుండి జగనన్న అమలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని గోరంతల కొండంతలుగా చూపుతూ ప్రతిపక్షాలు చేస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం కూడా సక్రమంగా జరుగుతున్న పింఛన్ల పంపిణీ వ్యవస్థను సైతం అభాసుపాలు చేయడానికి చంద్రబాబు కో గ్రూపు రాష్ట్రంలో వృద్ధులను ఇబ్బందులకు గురిచేసి వారి ఉసురు పోసుకుందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో నిత్యం వాలంటీర్ వ్యవస్థ ద్వారానేపెన్షన్ అవ్వ తాత లకు అందజేసిన ఘనత జగనన్న ప్రభుత్వానికి మాత్రమే దక్కింది అన్నారు. కానీ తెదేపా జనసేన మొదటినుండి వాలంటీర్లపై విషము కక్కుతూనే ఉన్నారని ఆయన అన్నారు.ఆ ఫలితమే నేడు సక్రమంగజరుగుతున్న పెన్షన్ కార్యక్రమం నిలిచిందని ఆయన తెలియజేశారు. అసలు వాలంటీర్లు చేసిన తప్పిదం ఏమిటోప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలపైనే ఉందని ఆయన అన్నారు. తెదేపా జనసేన చేసిన అనాలోచిత చర్యల వలన ఇప్పటికే రాష్ట్రంలో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి ఉసురు పోసుకోకుండా సక్రమంగా సత్వరమే పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఎన్నికల కమిషన్ కు తప్పుడు ఆరోపణలు చేసి పెన్షన్ కార్యక్రమాన్ని అడ్డుకున్నటమే కాక పలువురు వృద్ధులకు మరణానికి సైతం కారణమైన పరిస్థితులలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం వారి గృహాల వద్దకే అందజేసేలా చర్యలు చేపడితే వారి కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నా పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పండు టాకుల ఉసురు పోసుకోవద్దని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## రీడింగ్ రూమ్ అధ్వర్యంలో ఉచిత చలివేంద్రం




అగ్ని న్యూస్,మార్కాపురం:ఎస్. సి. వి. కె.నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు ప్రజల దాహర్తి ని తీర్చేందుకు ఎస్.సి.వి. కె . నిలయం ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమాన్ని సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి,అధ్యక్షులు డాఎం ఐ. బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రటరీ మోహనరెడ్డి, కోశాధికారి పి.మల్లికార్జున రావు లు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో గుంటక వెంకట రెడ్డి,మొగుళ్లూరి మల్లికార్జున రావు,యక్కలి రమేష్ , మద్దాల కృష్ణరావు , పఠాన్ హుస్సేన్ ఖాన్, కుందూరు వెంకటరెడ్డి, బచ్చు కృషయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### - బీజేపీ నాయకులు కృష్ణారావు



అగ్ని న్యూస్, మార్కాపురం: సంక్షేమ పథకాల్లో భాగమైన పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యతప్రభుత్వం పైన ఉందని మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పివి కృష్ణారావు తెలిపారు. గతంలో వాలంటీర్లు లేని రోజుల్లో కూడా పింఛన్లు గ్రామాల్లో వార్డుల్లో ఇచ్చిన సందర్భాలు నాయకులు గుర్తు తెచ్చుకోవాలని వాలంటీర్లే వెళ్లి ఎందుకు ఇవ్వాలి అనేదానికి వైసీపీ ప్రభుత్వం ఏమి ఆశిస్తుందో చెప్పలేకపోతున్నారన్నారు.సంక్షేమం అనేది నిరంతరాయంగాజరగాల్సిన కార్యక్రమం ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తుందో వేల సంఖ్యలో సచివాలయం సిబ్బంది ఉన్నప్పటికీ వారిని పూర్తిస్థాయిలో వినియోగించి పెన్షన్ దారులు అందరికీ ఇంటి వద్దకే పింఛన్లు చెల్లించేటట్టుగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పి వి కృష్ణా రావు తెలిపారు.




## ఉమ్మడివరం లో భవిష్యత్తు కు గ్యారెంటీ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని జి. ఉమ్మడివరం గ్రామ ఎస్సీ పాలెంలో నిర్వహించిన బాబు సూపర్ - 6, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రభుత్వంలో పేదలకు చేసిన అభివృద్ధి గురించి గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బూదాల



అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం: టీడీపీ అభ్యర్థిగా రెండు మార్లు బరిలో నిలిచి ఓటమి చెందిన బూదాల అజి తారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ ఉన్నతికి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా షర్మిలకు హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భవిష్యత్తులో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు అనంతరం పలువురు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## వచ్చే ఎన్నికలు 22 ఏళ్ల ప్రజాసేవ.. డబ్బు కు మధ్య జరుగుతున్న యుద్ధం

### - కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే ఎన్నికలు 22 ఏళ్ల ప్రజాసేవ,డబ్బు కు మధ్య జరుగుతున్న యుద్ధమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తెలిపారు.పట్టణంలోని 9,10 వ వార్డులలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి,కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 22 సంవత్సరముల నుండి ప్రజల ప్రజాసేవలోనే గడిపానని వచ్చే ఎన్నికల్లో ఒక ఛాన్స్ ఇవ్వాలని ప్రజల జీవితాలు బాగుపడాలంటే మార్కాపురం ప్రత్యేక జిల్లా తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే జిల్లా సాధ్యమవుతుంది అని వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని ప్రజలు ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు 9,10 వ వార్డు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన వృద్ధులకు పెన్షన్ పంపిణీ



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం అన్ని సచివాలయాలలో ఆలస్యంగా ప్రారంభమైంది.మధ్యాహ్నం 2 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ చేస్తామన్న అధికారులకు సంబంధిత ఖజానాకు నగదు సమయానికి రాకపోవడంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. సాయంత్రం 4 గంటల నుంచి అధికారులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.దీంతో పెన్షన్లు తీసుకునేందుకు పెన్షన్ దారులు ఒకసారిగా ఎగబడ్డారు.ఎట్టకేలకు తమ పెన్షన్ డబ్బులు అందడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ ని వీడి వైకాపా లో చేరిన
# ముస్లిం ప్రతినిధులు



అగ్ని న్యూస్,కంభం: నియోజకవర్గం లో వైస్సార్సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి, తమ్ముడు కేపీ కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన పంచాయితీ మెంబర్ షేక్. ఇబ్రహిం, కోనేటి వీధి చెందిన టీడీపీ యువ కార్యకర్త షేక్. అబ్దుల్ రహమాన్ వారి కుటుంబ సభ్యులు టీడీపీని విడి వైసీపీ పార్టీలో చేరారు.వీరికి యువనేత కృష్ణ మోహన్ రెడ్డి, వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి, రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ విజయానికి అన్నీ రకాలుగా కృషి చేయాలని,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.



## వైసీపీకి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బొందలపాడు గ్రామంలో ఇంటింటికి మన కందుల ప్రజాగళం మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చాబోలు రమేష్, చాబోలు కాశయ్య, శీలం బాదరయ్య, చాబోలు కాశీరత్నం, చాబోలు యేసయ్య, చాబోలు బోయసు, చాబోలు జానయ్య, చాబోలు బుర్రయ్య, చాబోలు బాబు, కె రాజేష్, కె రాజ్ కుమార్, సానికొమ్ము వెంకట సుబ్బారెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి, తవణం శివారెడ్డి, పొదిలి బాల కాశయ్య, కాశీ రావు, సాని కొమ్ము పెద్ద వెంకటేశ్వర రెడ్డి, ఎండాది బాలయ్య, దూదేకుల మౌలాలి, పొదిలి చిన్న ముసలయ్య, సాని కొమ్ము సుబ్బారెడ్డి, పొట్లపాటి ప్రసాద్ తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, గొలమారి నాసర్ రెడ్డి దూదేకుల మస్తానయ్య మట్టం వెంకటేశ్వర్లు, తిరుమలరెడ్డి వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)